క్లుప్తంగా

ఉపాధ్యాయుడి కుటుంబానికి చేయూత



బ్యాంకు పాస్‌పుస్తకాన్ని అందజేస్తున్న ఎంఈఓలు శ్రీనివాస్‌గౌడ్, ధారాసింగ్

సూర్యాపేట : ఆత్మకూర్(ఎస్) మండలం శెట్టిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పల్లా సుదర్శన్‌రెడ్డి ఫిబ్రవరి నెలలో అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సోమవారం తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సహకారంతో రూ.1,31,700లను సుదర్శన్‌రెడ్డి కుమార్తె పల్లా నిర్వాణరెడ్డి పేరు మీద స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేసిన పాస్ పుస్తకాన్ని సూర్యాపేట, ఆత్మకూరు మండల విద్యాధికారులు శేషగాని శ్రీనివాస్, ధారాసింగ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోపగాని సోమయ్య చేతుల మీదుగా మృతుడి భార్య సునీతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మన్నూరు నాగన్న, జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల దేవరాజు, జిల్లా నాయకులు అమరబోయిన రామకృష్ణ, రావులకొల్పు సుధాకర్, మెంతబోయిన సైదులు, లింగారెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

తిరుమలగిరి (తుంగతుర్తి): తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మద్దూరి శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా వంగరి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వంగరి సోమయ్య, కార్యదర్శిగా ఉపేందర్, కోశాధికారిగా రాజు, కార్యవర్గ సభ్యులుగా అంబదాస్, వెంకన్న, మల్లయ్య, సత్యనారాయణ ఎన్నికయ్యారు.

తాటిపాముల వాసికి డాక్టరేట్



ప్రభాదేవి

తిరుమలగిరి (తుంగతుర్తి): మండలంలోని తాటిపాములకు చెందిన చెరుకు ప్రభాదేవికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సోమవారం పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రదానం చేసింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ వీబీ.నరసింహ పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌పై పీహెచ్‌డీ పరిశోధన పత్రం సమర్పించారు.

చికిత్స ద్వారా టీబీని నయం చేయొచ్చు

అర్వపల్లి: క్షయ వ్యాధి (టీబీ) లక్షణాలు ఉండి సకాలంలో గుర్తించి చికిత్స చేయడం ద్వారా నయం చేయవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ చెప్పారు. జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ పల్లె దవాఖానాలో సోమవారం క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ఎల్‌టీ చొక్కయ్య, ఎంఎల్‌హెచ్‌పీ గౌతమి, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలి

అర్వపల్లి: గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ టి.గోపి ఆదేశించారు. తిమ్మాపురం గ్రామంలో సోమవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గజవెల్లి రమేష్, సిబ్బంది కృష్ణ పాల్గొన్నారు.

ప్రభాకర్ మృతికి సంతాపం

తుంగతుర్తి: తుంగతుర్తికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు మేడే ప్రభాకర్ సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో బుర్ర శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, సుదర్శన్, ముత్తయ్య, దేవరాజు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీచౌడమ్మ జాతర

చివ్వెంల: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవం శ్రీచౌడమ్మతల్లి లింగమంతుల స్వామి జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బండారు రాజా, నాగరాజు యాదవ్, జానియాదవ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తిరుమలగిరి(తుంగతుర్తి): తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ రాథోడ్ ఇటీవల మృతిచెందాడు. దీంతో స్టేషన్‌కు చెందిన పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సోమవారం రూ.60 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి, తిరుమలగిరి ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న పోలీసులు

పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోరా!

- అంతటా నిర్వహణలోపమే..
- ఎండల తీవ్రతతో ఎండిపోతున్న మొక్కలు
- గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా నీరందించాలంటున్న ప్రజలు



జయరాంగుడి తండాలో పల్లె ప్రకృతి వనంలో ఎండిపోతున్న మొక్కలు

చివ్వెంల: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు గ్రామాలకు కొత్త శోభను తెచ్చిపెట్టాయి. కానీ, నేడు వాటి నిర్వహణను పట్టించుకునే వారే లేకుండా పోయారు. వీటి నిర్వహణకు పెద్దగా ఇబ్బందులు లేకున్నప్పటికీ ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగి మొక్కలు ఎండిపోతున్నాయి. పల్లె ప్రకృతి వనాల్లోని అన్నిరకాల మొక్కలకు రోజువారీగా సరిపడా నీటిని అందిస్తేనే పచ్చదనంతో కళకళాడుతాయని ప్రజలు అంటున్నారు.

31 పంచాయతీల్లో ప్రకృతి వనాలు

మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామంలో 20 గంటల నుంచి ఎకరం విస్తీర్ణంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. పల్లె ప్రకృతి వనాల మధ్యలో చక్కని రహదారుల వాకింగ్ ట్రాక్‌లు బెంచీలు కూడా ఏర్పాటు చేశారు. చిన్న పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన ఆట వస్తువులు కూడా పెట్టారు. హరితహార పథకం మొక్కలను అధికారులు గ్రామ పంచాయతీలకు అప్పగించారు. పల్లె ప్రకృతి వనం చుట్టూ పెన్సింగ్‌తోపాటు, కమాన్, గేట్‌ను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతను గతేడాది జనవరి వరకు గ్రామ పంచాయతీలు, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సిబ్బంది చూశారు. ప్రస్తుతం పంచాయతీల్లో సర్పంచ్‌లు లేకపోవడం.. ప్రత్యేకాధికారుల పాలన సాగుతుండడంతో వీటిపై శ్రద్ధపెట్టేవారు లేకుండా పోయారు. వేసవి కావడంతో పండ్లు, పూల మొక్కలు, ఇతర చెట్లు ఎండిపోతున్నాయని, ఆయా మొక్కలకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా నీటిని అందిస్తూ కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూస్తాం

ఎండల తీవ్రత పెరుగుతోంది. పల్లె ప్రకృతి వనంలోని చెట్లు, ఇతర పండ్లు, పూల మొక్కలు ఎండిపోకుండా జీపీల ద్వారా నీటిని అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, ఈజీఎస్, జీపీ సిబ్బందితో సమావేశం నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇచ్చాం.

– సీహెచ్.సంతోష్ కుమార్, ఎంపీడీఓ చివ్వెంల

స్లాట్ బుకింగ్ విధానం రద్దుచేయాలి



నిరసన తెలుపుతున్న డాక్యుమెంట్ రైటర్లు

సూర్యాపేట : ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతి ద్వారానే రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని సూర్యాపేట డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షుడు తన్వీర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో స్లాట్ బుక్ విధానాన్ని రద్దు చేసిందని.. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విధానాన్ని అమలు చేయడం వలన కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్లాట్ విధానంతో రానున్న రోజుల్లో డాక్యుమెంట్ రైటర్స్ జీవన ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో వినియోగదారులు నష్టపోయే అవకాశం కూడా నెలకొందన్నారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ గుడుగుంట్ల అంబేడ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆకునూరి మురళీమనోహర్‌రావు, కందిమల్ల మధుసూదన్, గౌరవ సలహాదారులు ఎండీ.గౌస్‌ఖాన్, రవీందర్‌రావు, గట్టు మహేందర్, వీర్లపాటి వెంకన్న, మారోజు విక్రమ్ కుమార్, చెరుకు శ్రీనివాస్, కొల్లూరు సోమయ్య, వినయ్‌కుమార్, నజీర్, పసుపులేటి సతీష్, రజినీకాంత్, సాయి, విక్రమ్, నజీర్ బాషా, ఉపేంద్రాచారి, ఉపేందర్ పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట అర్బన్ : ముందస్తు అడ్మిషన్లు స్వీకరిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు స్వీకరిస్తున్నా సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించాలన్నారు. సమావేశంలో నాయకులు మహేష్, నవీన్, వినయ్, శ్రీధర్, పవన్, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం : ఎస్పీ



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేటటౌన్: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ కె.నరసింహ పేర్కొన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి మాట్లాడారు. బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు.

రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించొద్దు

పట్టణాల్లో రోజురోజుకూ వాహనాల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించవద్దని ఎస్పీ కె.నరసింహ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణాల్లోని ముఖ్యమైన కూడళ్లు, జంక్షన్‌ల వద్ద, వాణిజ్య ప్రాంతాల్లో వాహనదారులు అడ్డగోలుగా వాహనాలు నిలపడం, రోడ్లపైన వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ పెరిగి సమస్యలు వస్తున్నాయని పేర్కొన్నారు. వాహనాలు ఇతరులకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

బీఆర్‌ఎస్ సభ విజయవంతం కావాలని పూజలు



పిల్లలమర్రి శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సూర్యాపేట : వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావాలని సోమవారం సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రి శివాలయంలో బీఆర్‌ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులుగౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నికల నిర్వహించినా గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బంగారి శ్రీనివాస్, రాపర్తి సైదులు, బత్తుల రమేష్, రాపర్తి మహేష్, పూర్ణయ్య, శంకరాచారి, జె.సత్యనారాయణ, రాజు, వెంకన్న, లింగయ్య, వీరయ్య, నాగరాజు, సత్తయ్య, అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.

అర్వపల్లి: వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. అర్వపల్లిలో సోమవారం నిర్వహించిన ఆ పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కిశోర్ నాయకత్వంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లనున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, బొడ్డు రామలింగయ్య, వల్లపు గంగయ్య, మండల నాయకులు డాక్టర్ రామకోటి, మిర్యాల వెంకన్న, ఓర్సు వెంకన్న, సంజీవ్‌నాయక్, గోసుల విజయ్, డి.యల్లంరాజు, మల్లేష్, మురళి, కిరణ్, సుధాకర్, యాదగిరి, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ వజ్రోత్సవ సభను జయప్రదం చేయాలి

తుంగతుర్తి : ఈనెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ తుంగుతర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. సోమవారం తుంగుతర్తి మండలం కొత్తగూడెం గ్రామంలో రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మట్టపల్లి శ్రీశైలం, గుండగాని దుర్గాయ్య, సింహాద్రి, కరుణాకర్, నిరంజన్ రెడ్డి, మహేష్, ఉప్పలయ్య, యాదయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : బీఆర్‌ఎస్ పార్టీ వజ్రోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. సోమవారం మద్దిరాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు వద్దాణం మధుసూదన్, కొలగాని వెంకన్న, గోల్కొండ మల్లేష్, రవి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఈఓపై చర్యలు తీసుకోవాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

భానుపురి (సూర్యాపేట) : ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తున్న డీఈఓ పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి.రాంబాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు తప్పుడు ప్రచారాలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని కోరారు. అడ్మిషన్ల రూపంలో వేల రూపాయలు వసూలు చేస్తున్నాయని ఈ విషయమై ఫిర్యాదు చేసినా డీఈఓ పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం



భార్గవ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్

నూతనకల్: బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం పరామర్శించారు. నూతనకల్ మండలం ఎర్రపహాడ్‌లో ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడిన అనంతుల లింగయ్య కుమార్తె లాస్య, అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ధర్మారపు సురేష్ కుమారుడు భార్గవ్‌ను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు గాడ్దుల లింగరాజు, అవిలయ్య, శీలం నారాయణ, అనంతుల లింగన్న, కనకటి మహేష్, అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.

డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

తుంగతుర్తి: ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరిశెట్టి మునీందర్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన డివిజన్ స్థాయి డీలర్ల సమావేశంలో మాట్లాడారు. డీలర్లకు సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఫర్టిలైజర్ డివిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు పూసపెల్లి యాదగిరి, ఫర్టిలైజర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జూరి రవీందర్, రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు మొరిశెట్టి యోగి, గుండా ఈశ్వరయ్య, సోమ వెంకన్న, డీలర్లు పాల్గొన్నారు.

మర్రి వెంకటమ్మ మృతికి నర్సంపేట ఎమ్మెల్యే సంతాపం

తిరుమలగిరి(తుంగతుర్తి) : కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి మాతృమూర్తి వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం తిరుమలగిరి మండలం వెలిశాలలో మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఆటాపాటలతో విద్యాబోధన చేయాలి



సూర్యాపేట : గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న సీడీపీఓ సుబ్బలక్ష్మి తదితరులు



తుంగతుర్తి : కొత్తగూడెంలో పిల్లలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

తాళ్లగడ్డ (సూర్యాపేట): అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఆటాపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సుబ్బలక్ష్మి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని 39వ వార్డులో అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు సర్టిఫికెట్లను ప్రదానం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ గోనె నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు సోమ పద్మ, జహంగీర్, భాగ్యలక్ష్మి, జానకమ్మ పాల్గొన్నారు.

తుంగతుర్తి : బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికారం అందించాలని తుంగుతర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం తుంగతుర్తి మండలం కొత్తగూడెంలోని రైతువేదికలో నిర్వహించిన పోషణపక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్, సీడీపీఓ శ్రీజ, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, సూపర్‌వైజర్లు మంగమ్మ, ఖైరున్నిసా, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీబాయి, శారద, నిర్మల, ఏఎన్‌ఎంలు, ఆశాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అర్వపల్లి: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కోడూరు యూపీఎస్ హెచ్‌ఎం ఇట్టమళ్ల అశోక్ అన్నారు. గ్రామ పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం, సీమంతం, పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంద సునిత, ఉపాధ్యాయులు ఎల్.రాంసింగ్, ఎస్.జయసుధ, విజయకుమార్, భిక్షం, రమేష్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాగారం : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం తహసీల్దార్ వి.బ్రహ్మయ్య అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ టీచర్లు రేకల సుమిత్ర, యాట వసంత, జి.సరస్వతి, మంజుల, హరిత, ఉష, వైద్య సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి(తుంగతుర్తి): రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం ఆయన తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలోని బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి మంగళవారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేయనున్న శంకుస్థాపన కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, పాలెపు చంద్రశేఖర్, డానియల్, కిష్టునాయక్, అబ్బాస్, లింగయ్య, రాము గౌడ్, సుధాకర్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడాలి

మద్దిరాల : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ మద్దిరాల మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సోమవారం మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బర్పటి ఉపేందర్ నేతృత్వంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ యాత్రలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో అవిలమల్లు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, ఉపేందర్, పాక అమృతమల్లు, తాళ్లపెల్లి కంఠం, కూజ ఎల్లేష్, కోడి కుమార్‌యాదవ్, రామ్మూర్తి, గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని



సమావేశంలో మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

తాళ్లగడ్డ (సూర్యాపేట): తెలంగాణ ప్రజలు బీజేపీ అధికారాన్ని కోరుకుంటున్నారని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సూర్యాపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సంఘటనా–సంరచనా జిల్లా ఇన్‌చార్జ్ నాగపురి రాజమౌళిగౌడ్ మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయిలో పటిష్ట పరిస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు అవకాశాలు ఉంటాయన్నారు. రాష్ట్ర పార్టీ ఇచ్చే పిలుపులను కార్యకర్తలకు చేరవేయాలని జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకుడు బొబ్బ భాగ్యరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు సలిగంటి వీరేంద్ర, మల్లెపాక సాయిబాబా, జిల్లా కార్యదర్శి కొండా హరీష్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ధారావత్ సంతోష్ నాయక్, అసెంబ్లీ కన్వీనర్లు కాపా రవికుమార్, కనగాల నారాయణ, నాయకులు సులోచన, వంగవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమెరికా -భారత్ వాణిజ్య ఒప్పందాలను ఖండించాలి

తుంగతుర్తి: అమెరికా ఉపాధ్యక్షుడు భారత్ పర్యటనలో భాగంగా చేసుకోబోయే వాణిజ్య ఒప్పందాలను విరమించుకొని వెనక్కి వెళ్లిపోవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం తుంగతుర్తిలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందాలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, ముజ్జిగ వెంకటేశ్వర్లు, కమటం వెంకన్న, వీరయ్య, రోశయ్య పాల్గొన్నారు.

మన సంస్కృతిని భావితరాలకు తెలపాలి



తాను గీసిన చిత్రాన్ని జడ్జికి అందిస్తున్న ఆనంద్

సూర్యాపేట అర్బన్: చిత్రలేఖనంతో మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలపాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీవాణి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని 17వ వార్డుకు చెందిన కార్టూనిస్టు ఆనంద్ నివాసంలో ఆయన ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీని పరిశీలించి మాట్లాడారు. బుద్ధుని జీవిత చరిత్ర, సమ్మక్క సారక్క, జాతీయ నాయకులు, జాతీయ పక్షి చిత్రపటాలు మనసుకు చేరువయ్యాయన్నారు. కొన్నేళ్లుగా ఆనంద్ తన చిత్రలేఖన ప్రదర్శనలో ఎన్నో అవార్డులు పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ తాను వేసిన జడ్జి శ్రీవాణి చిత్ర పటాన్ని ఆమెకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపెల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, సీనియర్ న్యాయవాది శశిధర్, ఉంద్రుగొండ ఆలయ అభివృద్ధి చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ప్రముఖ కవి బెల్లంకొండ శ్రీరాములు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఖాన్, గ్రీన్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, కవి మహ్మద్ హమీద్ ఖాన్ పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



ఫుడ్ స్టాల్‌ను ప్రారంభిస్తున్న నరేందర్

సూర్యాపేట అర్బన్: ఆరోగ్యమే మహాభాగ్యమని, మనం ఆరోగ్యంగా ఉంటేనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ముప్పారపు నరేందర్ అన్నారు. సోమవారం ఉదయం కొత్త బస్టాండ్ సమీపంలో మన ఊరి చద్దన్నం ఫుడ్ స్టాల్‌ను శివ సాయి పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్షుడు తోట నాగమణితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ పసల భాస్కర్, క్రాంతి కుమార్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి



జాజిరెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న టీచర్లు

ఆత్మకూర్ (ఎస్) : బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని ఆత్మకూర్ (ఎస్) ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. సోమవారం ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలో మండల స్థాయి విద్యా ప్రగతి, వచ్చే విద్యాసంవత్సరం ప్రగతిపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీహరి, వెంకటయ్య, బాసిత్, ఆర్పీలు వై.సుభాష్ చంద్రబోస్, వెంకట్‌రెడ్డి, రజిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జి.ఇందిర ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో బడిబాట చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్దిరాల: మండలంలోని ముకుందాపురం, గుమ్మడవెల్లి గ్రామాల్లో సోమవారం బడిబాట ర్యాలీలు తీశారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దు

అర్వపల్లి: ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దని జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిర కోరారు. సోమవారం వేల్పుచర్ల, రామన్నగూడెం, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లోని ఎన్‌డీసీఎంఎస్, పీఏసీఎస్, యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఉత్పత్తుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ రామస్వామి, సిబ్బంది మహేందర్, నిర్వాహకులు చిక్కుల శేఖర్, గైగుళ్ల శ్రీకాంత్, నిమ్మల నిరంజన్, బొల్లం సైదులు, జె.రాంప్రసాద్ పాల్గొన్నారు.